సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

బుధవారం 1-1-2025

సంపుటి: 20 సంచిక: 237

పేజీలు: 4+6 వెల: రూ.1

పాఠకులకు, ప్రకటనకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, 'సత్యం' టీవీ వీక్షకులకు **నూతన సంవత్సర శుభాకాంక్షలతో..**

\- 'సత్యం' టీమ్, శ్రీకాకుళం

2025

## మీ అభిమానంతోనే పునర్జన్మ వచ్చింది: గుండ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అభిమానులు, శ్రేయోభిలాషుల దీవెనలతోనే తనకు మళ్లీ భగవంతుడు పునర్జన్మను ప్రసాదించాడని మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా తనకు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చినవారితో ఆయన మాట్లాడుతూ పెద్ద గండం నుంచే బయటపడ్డానంటే అందుకు కారణం అభిమానుల బలమైన కోరికేనన్నారు. మాజీ ఎమ్మెల్యే



లక్ష్మీదేవి మాట్లాడుతూ గడిచిన ఏడాది తమ కుటుంబం కష్టాలను ఎదుర్కొన్నప్పుడు అండగా నిలిచింది అభిమానులేనన్నారు.



• ఎడిటోరియల్

# కాలానికి అతీతులం కాలేం..!

కాలానికి నియతి స్వభావం. కాలం దొర్లకపోతే కాలం గడవని లోకం పిచ్చిదైపోతుంది. పడమటి కొండల్లో దిగులుగా దిగిన సూర్యుడు తూరుపు కొండల్లో నవ్వుతూ లోకం నిదుర లేపడానికి రావాల్సిందే. కురిసే మబ్బులు, ఉరిమే ఉరుములు, మెరిసే మెరుపులు, పూచే పువ్వులు, వీచే గాలులు, పెరిగే వయసులు, రాలే ఆకులు సర్వం సమస్తం కాలం చేతి మాయాజాలాలే. పొద్దు పొడుపు, పొద్దుగుంకడాల మధ్య నడవాల్సిన మనకు కాలమే తోడు నీడ. కాలంతో పరుగులు పెట్టాలి. కాలానికి ఎదురీదుతున్నామనుకుంటూ, కాలగతిలోనే కొట్టుకుపోతూ ఉంటాం. గడిచిన ఒక్క క్షణాన్ని కూడా వెనక్కు తీసుకురాలేం. రావాల్సిన ఒక్క క్షణాన్ని కూడా ముందుగానే తీసుకురాలేం. కాలకృతి చేతిలో ఆకృతులం. అనంతకాలానికి ఆది లేదు. తుది ఉండదు. కానీ మనకు మాత్రం ఆది, అంతాలు ఉంటాయి. ఉండి తీరాలి. మనం కాలానికి అతీతులం కాము. అందుకే 'కాలాతీత విఖ్యాతుడు' పరబ్రహ్మ ఒకడే అన్నాడు త్యాగయ్య. మనవన్నీ దిన చర్యలే. ఉదయం లేవాలి. తినాలి. పడుకోవాలి. మళ్లీ లేవాలి. మళ్లీ పడుకోవాలి. ఇదే పునరపి.. పునరపి.. సృష్టికి ఆటోమేటిక్ అలారం ఉంటుంది. దానికి ఇంకొకరు అలారం పెట్టి సమయానికి తగు పనులు చేయాలని చెప్పాల్సిన పనిలేదు. మనకలా కాదు. అలారం తట్టి లేపాలి. గడియారం సమయం చెబుతూ తొందర పెట్టాలి. నిమిషాల ముల్లు వేగంగా తిరగాలి. గంటల ముల్లు నెమ్మదిగా నడవాలి. భోజనానికి గంట కొట్టాలి. బడికి గంట కొట్టాలి. పూజకు గంట కొట్టాలి. ఉంటే గుండె గంట కొట్టాలి. పోతే చావు డప్పు కొట్టాలి. గడియారాన్ని చూస్తూ బతకాలి. టైమ్ వచ్చినప్పుడు గడియారాన్ని చూడకుండానే పోవాలి. సృష్టి గడియారానికి, జీవ గడియారానికి, గోడ మీద లేదా చేతి గడియారానికి అంతర్గతంగా లంకె ఉంటుంది. పగలు పనిచేయాలి. రాత్రి పడుకోవాలి. ఇది సృష్టి ధర్మం. మనమిప్పుడు పగలు పడుకుని రాత్రిళ్లు జడలు విప్పి నర్తిస్తున్నాం. ఆ చర్చ ఇప్పుడు అనవసరం. ఆఫీసు వేళలు, ఇతర రోజువారీ కార్యక్రమాలు, సమస్త దైనందిన జీవితం ఈ జీవ గడియారం పరిధిలోనే ఉంటుంది. ఉండాలి. కాలం కొమ్మకు చిగురించిన యుగాలెన్నో? కుసుమించిన పుష్పాలెన్నో? కాచి.. పండి.. రాలిపోయిన పళ్లెన్నో? చీకటి దుప్పటి కప్పుకుని రెప్పవేసిన రాత్రులెన్నో? వెలుగుపూల రేకులు విచ్చిన వేకువలెన్నో? వాలిపోయిన పొద్దుల్లో వర్ణాల సుద్దులెన్నో? రాలిపోయిన కాలం ఆకుల మాటున వినిపించే జ్ఞాపకాలెన్నో? రానున్న కాలం ఇవ్వనున్న అనుభవాలెన్నెన్నో? అందుకే సినీకవి అన్నట్టే మనం పాడుకోవాలి. అన్నట్టు మొన్నటి వరకు ఎండలు కాసినా, కొత్త ఏడాది సందర్భంగా ఈరోజు తెలి మంచు 11 వరకు కనిపించింది. అందుకే తెలి మంచు కరిగింది.. తలుపు తీయనా ప్రభూ! ఇల గొంతు వొణికింది.. పిలుపు నీయనా ప్రభూ!? నీ దోవ పొడవునా కువకువల స్వాగతము.. నీ కాలి అలికిడికి.. మెలకువల వందనము. ఈ పూల రాగాల పులకింత గమకాలు.. గారాబు కవనాల గాలి సంగతులు.. నీ చరణ కిరణాలు పలుకరించిన చాలు.. పల్లవించును ప్రభూ పవళించు భువనాలు భానుమూర్తీ! నీ ప్రాణకీర్తన విని.. పలుకనీ ప్రణతులనీ ప్రణవ శృతినీ.. పాడనీ ప్రకృతినీ ప్రథమ కృతిని. భూపాల నీ మ్రోల ఈ బేల గానాలు.. నీ రాజసానికవి నీరాజనాలు.. పసరు పవనాలలో.. పసికూన రాగాలు.. పసిడి కిరణాల పడి పదును దేరిన చాలు.. తలయూచు.. తలిరాకు బహుపరాకులు విని దొరలనీ.. దోర నగవు దొంతరనీ.. తరలనీ దారి తొలగి రాతిరిని.

గతం గాయలెన్ని ఉన్నా.. రేపటి ఆశల వెలుగులు ఆ గాయాలను మాయం చేస్తూనే ఉంటాయి. రోజూ రాత్రి పడ్డ చీకటి తెర తొలగి.. పొద్దుటికి వెలుగు పూల వసంతం వస్తూనే ఉంటుంది. తెలి మంచు కరిగే వేళలో.. ఇలగొంతు వొణికే వేళలో.. లోకం తలుపు తెరిచి.. సూర్యుడిని పిలిచి బొట్టు పెట్టి.. ఏ రోజుకారోజు నవనవోన్మేష నవోదయ కావ్యాలు, కార్యాలు రచించాలి. తొలిపొద్దు కిరణాలు భూమిని తాకేవేళ పక్షుల కువకువల స్వాగతాల వందనం. సూర్యుడి కాలి అలికిడికి మన మెలకువే వందనం. సూర్యుడి రాకకు పూల పులకింత గమకాలు. గాలికి పూసిన గంధాలు. లోక దైనందిన కావ్యంలో కొత్త పేజీ రాయడానికి ఉత్ప్రేరకాలు. కిరణజన్య సంయోగ క్రియతో పత్రహరితప్రాణం నింపుకోవడానికి, ఒంపుకోవడానికి బంగారు కిరణాలు. జగతి ప్రతినిత్యం చైతన్యం నింపుకోవడానికి పొంగారు కిరణాలు. 2024 గతం రాత్రి దారి తొలగి.. 2025 భవిష్యత్ వెలుగులకు దారి ఇచ్చే ఉషోదయ వేళ.. నూతన సంవత్సర శుభాకాంక్షలతో..




# పోటెత్తిన అభిమాన సంద్రం



(సత్యంన్యూస్, టెక్కలి)

కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో బుధవారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. అభిమానలు రాకతో నిమ్మాడలో దారులన్నీ జనసంద్రంతో నిండిపోయాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపి వారితో తమ ఆనందాలు పంచుకున్నారు. అచ్చెన్నాయుడు పిలుపు మేరకు బొకేలు, శాలువాల స్థానంలో నోటు పుస్తకాలు కొనుగోలు చేసి పేదల పిల్లలకు చేయూత ఇచ్చేలా కార్యకర్తలు, అభిమానులు ముందుకు వచ్చారు. వారి చొరవను రాష్ట్ర మంత్రి అచ్చెన్న, కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు అభినందించారు. జిల్లా ప్రగతికి అన్నివేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న తెలిపారు. జిల్లాను అభివృద్ధి పదంలో తీసుకు వేళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కింజరాపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.







HAPPY NEW YEAR!
2025
పాత చేదును మరచి నవశకానికి స్వాగతం పలుకుదాం
జీవితంలో విజయం వైపు అడుగులు వేద్దాం
నరసన్నపేట నియోజకవర్గ ప్రజలకు,
అధికారులకు
తెలుగుదేశం పార్టీ కుటుంబ శ్రేణులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
బగ్గు రమణమూర్తి MLA
నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు
Happy new year
Happy new year
Happy new year
Happy new year
Happy new year


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
Happy New Year
రాబోయే దారి వెంట ముళ్లున్నా..
వాయుగుండమై వణికిస్తున్నా..
నడిచే నడక నిప్పుల కొలిమైనా..
మీ చేతిని విడువం..మీ మార్గం వదలం..
ఈ చీకటిని చీల్చుకుంటూ ..
వెలుగులు తీసుకురావడం మీకు కొత్తేమీ కాదు..
కొత్త సంవత్సరం విమర్శలను కూడా
విజయాలతో తిప్పికొట్టి పట్టుదలకు ఆకలి వేస్తే..
అది తెగువతో చేతులు కలిపితే ఇలా ఉంటుందా..
అని నిరూపించడానికి సిద్ధమవుతున్న
జగనన్న అభిమానులకు, వైకాపా కార్యకర్తలకు,
నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలతో...
దుంపల రామారావు (లక్ష్మణరావు మాస్టారు)
రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,
వైఎస్సార్‌సీపీ కళింగ సంక్షేమ వర్గ రాష్ట్ర అధ్యక్షులు,
ఆమదాలవలస నియోజకవర్గం, శ్రీకాకుళం.


మా ఐటీఐలో
చదువుతున్న విద్యార్థులు,
వారి తల్లిదండ్రులు, సిబ్బంది,
మరియు మిత్రులు,
శ్రేయోభిలాషులు అందరికీ
HAPPY NEW YEAR
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
2025
భారతి I.T.I.
బలగ జంక్షన్, శ్రీకాకుళం, ఫోన్: 08942-279086
సాయిరత్న I.T.I.
పెద్దకోవెల దరి - నరసన్నపేట ఫోన్: 08942-276428


శ్రీకాకుళం జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
అధికారులకు, డాక్టర్లకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు, హాస్పిటల్ సిబ్బందికి
2025 Happy New Year
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు అత్యుత్తమ వైద్య
సేవలందించుటకు ఎల్లప్పుడూ
ముందుంటామని తెలియజేసుకుంటూ...
సదా మీ వైద్య సేవలో...
డా॥ వండాన శేషగిరిరావు
MBBS, DHM, DAC, MAMS,
శ్రీమతి రూపవతి, B.A.,
డా॥ వండాన కిరణ్‌కుమార్
M.D (Gen. Med.)
జనరల్ ఫిజిషియన్
డా॥ వండాన సచిత్ర
M.D (Pediatrics)
చిన్నపిల్లల వైద్య నిపుణురాలు
డా॥ వరుదు విజయలక్ష్మి
MBBS
Er. వరుదు రాఘువేంద్ర
B.Tech
డా॥ వెలమల సునీత
MBBS, DGO
గైనకాలజిస్ట్
డా॥ వెలమల శరత్‌చంద్
M.D (Radiology)
రేడియాలజిస్ట్
వండాన హాస్పిటల్
సి.బి. రోడ్, శ్రీకాకుళం
Ph: 08942-296727, 6300995989
80 ఫీట్ రోడ్, శ్రీకాకుళం
Ph: 9392566399


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
పార్టీ కార్యకర్తలకు,
కష్టించి పని చేస్తున్న
తెలుగుదేశం సైనికులకు,
తెలుగు తమ్ముళ్లకు,
నియోజకవర్గంలో జనసైనికులకు,
ప్రజలు, అధికారులు, పార్టీ శ్రేణులకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు.
కూన రవికుమార్
శాసనసభ్యులు, ఆమదాలవలస




# HAPPY NEW YEAR 2025



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

# ఇక రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

## ఖరీఫ్ సీజన్ 2024 -25

### రైతన్నలకు ముఖ్య గమనిక

- మీ సమక్షంలో మీ గ్రామంలోనే రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు. ఏ రైతు కూడా నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదు.
- దళారులు లేక మధ్యవర్తులు మరియు మిల్లర్ల చేతిలో మన రైతన్నలు నష్టపోకూడదు. ఎటువంటి మోసాలకు తావు ఉండకూడదు.

రైతు సేవ కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా కూడా పనిచేస్తాయి. ఈ కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చును.

- e-పంట నందు నమోదు చేసుకొని e-KYC పూర్తి అయిన రైతులు, తమ ధాన్యమును విక్రయించుటకు సిద్ధమైన రైతుల వద్ద నుండి మాత్రమే ధాన్యము కొనుగోలు చేయబడును.
- RSK నందు గల టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతను పరిశీలించుటకు రైతు కల్లం వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలించెదరు మరియు వారు ఏ రోజు వస్తారో కూపన్ ద్వారా తెలియపరుస్తారు. రైతన్నలు RSK నుండి కూపన్ కచ్చితంగా తీసుకోవలెను.
- భారత ప్రభుత్వము నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను అనుసరించి రైతు సేవ కేంద్రాల వద్ద గల ధాన్యం కొనుగోలు సిబ్బంది ఐదు నాణ్యతా ప్రమాణ పరీక్షలను (అంటే వ్యర్థ పదార్థాలు, రంగు మారిన, కుచించుకుపోయిన, తక్కువశ్రేణి గింజలు, లేదా కేళీలు మరియు తేమ పరీక్ష) నిర్వహించి నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు. లేనిచో రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు లోబడే విధంగా మెరుగుపరచి సిద్ధం చేసుకొనవలెను.
- రైతు విక్రయించిన ధాన్యము వాటి విలువ తదితర వివరములతో కూడిన రశీదు FTO కొనుగోలు సమయంలో ఇవ్వడం జరుగుతుంది. రశీదు కచ్చితంగా తీసుకోవలెను.
- రైతుకు FTO (ఫండ్ ట్రాన్స్ఫర్ ఆర్డర్) కాపీను అందజేసిన తర్వాత రైతు యొక్క పాత్ర ముగుస్తుంది, కనుక రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ రైస్ మిల్లును సంప్రదించవలసిన అవసరంలేదు.
- కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యము కొనుగోలు చేసే ప్రతి రైతు వద్ద నుంచి బయోమెట్రిక్ (వేలిముద్రలు) స్వీకరించ వలసినందున, ప్రభుత్వముకు ధాన్యము అమ్మిన ప్రతి ఒక్కరైతు తమ బయోమెట్రిక్ (వేలిముద్రలు) సంబంధిత రైతు సేవ కేంద్రము నందు తప్పనిసరిగా ఇవ్వవలెను.
- కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యము వాహనములలో ఎగుమతి చేసిన దగ్గర నుండి రైస్ మిల్లు వద్ద దిగుమతి అయ్యేవరకు GPS పరికరం ద్వారా ట్రాక్ చేయబడుతుంది కనుక వాహన యజమానులు తమ వాహనాలకు GPS పరికరాన్ని తప్పనిసరిగా అమర్చి మాత్రమే ధాన్యము రవాణా చేయవలెను.
- ధాన్యం విక్రయించిన రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలలో డబ్బులు నేరుగా జమ చేయబడును.

రైతు సేవ కేంద్రం ద్వారా నిర్దేశించిన నాణ్యతా ఫలితాలు మాత్రమే పరిగణించబడతాయి. దీనిపై రైస్ మిల్లర్లు అభ్యంతరాలు పరిగణలోనికి తీసుకోబడవు.

- RSK ద్వారా కాకుండా ధాన్యమును బహిరంగ మార్కెట్లో అమ్మదలచిన రైతులు సదరు వివరములను RSKలో తప్పనిసరిగా నమోదు చేయవలెను. మీ పేరుతో మరొకరు ధాన్యం విక్రయించి దుర్వినియోగ పరచకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాము.
- ధాన్యం కొనుగోలులో ఏ దశలోనైనా రైతు నష్టపోకుండా పూర్తి పారదర్శకతతో రైతుకు పూర్తి మద్దతు ధర వచ్చే విధముగా చేస్తున్న ప్రయత్నాన్ని రైతులందరూ సహకరించాలని విజ్ఞప్తి.
- ఒకవేళ రైతు గోనె సంచులు కానీ, హమాలీలు కానీ మరియు రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ పైకము నేరుగా రైతు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుంది. పై సేవలకు ప్రభుత్వం చెల్లించే సొమ్ము వివరాలు మీ రైతు సేవ కేంద్రంలో తెలుసుకోవచ్చు.
- ప్రతి జిల్లాలో సంయుక్త కలెక్టర్ ధాన్యం కొనుగోలు బాధ్యతలు చూసేట్టు ఆదేశాలు ఇచ్చాము. రైతులు ఎవరికైనా ఇంకా ఇబ్బంది ఉంటే వారిని సంప్రదించగలరు.
- ధాన్యం విక్రయములో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదు చేయుటకు ప్రతి జిల్లా కేంద్రంలో మరియు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయబడినవి. అందుకుగాను టోల్ ఫ్రీ నెంబర్ 1967ను సంప్రదించగలరు.

### కనీస మద్దతు ధర

| ధాన్యం రకం | క్వింటాల్ (100 కేజీ)లకు | 40 కేజీలకు | 80 కేజీలకు |
|---|---|---|---|
| 1. సాధారణ రకము (కామన్) | రూ. 2300 | రూ. 920 | రూ. 1840 |
| 2. గ్రేడ్ 'ఎ' రకము | రూ. 2320 | రూ. 928 | రూ. 1856 |

### మద్దతు ధర పొందుటకు పాటించవలసిన నాణ్యతా ప్రమాణాలు

| | నాణ్యతా ప్రమాణాలు | కేంద్ర ప్రభుత్వం వారు అనుమతించిన గరిష్ఠ శాతం | |
|---|---|---|---|
| | | గ్రేడ్ ఎ | కామన్ |
| 1. | ఎ) వ్యర్థ పదార్థాలు, మట్టి, రాళ్ళు, పెళ్ళలు మొ॥ | 1.0 | 1.0 |
| | బి) చెత్త, తాలు మొ॥ | 1.0 | 1.0 |
| 2. | చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యం | 5.0* | 5.0* |
| 3. | పరిపక్వము కాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యపు గింజలు | 3.0 | 3.0 |
| 4. | (ఎ గ్రేడు రకం కొనుగోలులో) తక్కువ శ్రేణి ధాన్యపు గింజలు లేక కేళీలు | 6.0 | --- |
| 5. | తేమ లేక నిమ్ము | 17.0 | 17.0 |

*చెడిపోయిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యపు గింజలు 4% మించరాదు.

### పై సేవలకు ప్రభుత్వం ఆమోదించిన రేట్లు

| సంఖ్య | సేవ | | రేటు | |
|---|---|---|---|---|
| 1 | గోనె సంచుల వినియోగానికి - ఒక సంచికి (40 కేజీలు) | | రూ. 3.39 | |
| 2 | గోనె సంచుల వినియోగానికి - ఒక సంచికి (80 కేజీలు) | | రూ. 6.78 | |
| 3 | లేబర్ (హమాలీ) చార్జీలు క్వింటాలుకు | | రూ.17.17 | |
| 4 | రవాణా చార్జీలు | | శ్రీకాకుళం | టెక్కలి, పలాస |
| | | 0-8 ఒక క్వింటాకు | రూ.30.00 | రూ.28.00 |
| | | 8-20 అదనంగా | రూ.0.70 | రూ.0.70 |
| | | 20-40 ఒక కిలోమీటరు | రూ.0.65 | రూ.0.65 |
| | | 40-80 ఒక కిలోమీటరు | రూ.0.60 | రూ.0.60 |
| | | 80 పైబడి | రూ.0.50 | రూ.0.55 |

గౌ॥ శ్రీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గారు IAS.,
జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్, శ్రీకాకుళం

జిల్లా కంట్రోల్ రూం నెంబర్: 99634 79141
టోల్ ఫ్రీ నంబరు : 1967

గౌ॥ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు IAS.,
కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, శ్రీకాకుళం


మా ఖాతాదారులకు,
మిత్రులకు,
అధికారులకు,
అనధికారులకు,
ఆమదాలవలస
పట్టణ ప్రజానీకానికి
నూతన
సంవత్సర
శుభాకాంక్షలు
రాజు
సెల్‌పాయింట్
హోటల్ మురళీకృష్ణ క్రింద, మెయిన్‌రోడ్,
ఆమదాలవలస. ప్రొ॥: బి.రాజ్‌కుమార్,
గిఫ్ట్ ఆర్టికల్స్ అమ్మబడును.


మా ఖాతాదారులకు, మిత్రులకు,
అధికారులకు, అనధికారులకు,
ఆమదాలవలస పట్టణ ప్రజానీకానికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
Happy
2025
New Year
Rtn.జె.వెంకుబాబు
కౌన్సిలర్ (2005-2010)
ప్రెసిడెంట్: క్లాత్ & రెడీమేడ్ మర్చంట్ అసోసియేషన్
రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్


HAPPY
2025
NEW YEAR
శ్రీ లక్ష్మీనరసింహ
జ్యూయలరీ
వెండి, బంగారం నగల వ్యాపారం
మెయిన్‌రోడ్, ఆమదాలవలస.
సెల్: 9440001138
ప్రొ॥: తమ్మన సత్యరాజు,
తమ్మన మదన్‌కుమార్


HAPPY
2025
NEW YEAR
టీడీపీ నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు,
ఇతర ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు, బంధువులకు,
అధికారులకు,
అనధికారులకు,
శ్రేయోభిలాషులకు
నూతన
సంవత్సర
శుభాకాంక్షలు
సనపల ఢిల్లీశ్వరరావు
నారాయణపురం ఆనకట్ట
ఆయకట్టు ప్రాజెక్ట్ డైరెక్టర్


నూతన సంవత్సర శుభాకాంక్షలు
కాంగ్రెస్‌పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు,
ప్రజా ప్రతినిధులకు, రైతు సోదరులకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు, శ్రీకాకుళం జిల్లా ప్రజలందరికీ
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
తెలియజేసుకుంటూ...
HAPPPY
New
Year
2025
దేశిల్ల గోవింద మల్లిబాబు
మాజీ కౌన్సిలర్, శ్రీకాకుళం పట్టణ కాంగ్రెస్ నాయకులు


మా ఖాతాదారులకు,
మిత్రులకు, అధికారులకు,
అనధికారులకు, ఆమదాలవలస
పట్టణ ప్రజానీకానికి
నూతన
సంవత్సర
శుభాకాంక్షలు
2025
ప్రొ: పి.వెంకటరమణ
శ్రీ లక్ష్మీ దుర్గ
మెటల్స్
మెయిన్‌రోడ్, కెనరాబ్యాంక్ దగ్గర,
ఆమదాలవలస. సెల్: 9550315099
మా వద్ద రాగి, ఇత్తడి,
కంచు, స్టీల్,సిల్వర్ లభించును.


మిత్రులకు,
ప్రజా ప్రతినిధులకు,
శ్రేయోభిలాషులకు,
అధికారులకు,
అనధికారులకు
నూతన
సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు
2025
రుప్ప శేషగిరిరావు(గిరి)
35వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జ్,
శ్రీకాకుళం.


మా ఖాతాదారులకు,
మిత్రులకు,
ప్రజా ప్రతినిధులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి టైలర్
సోదర
సోదరీమణులకు
నూతన
సంవత్సర
శుభాకాంక్షలు
సాయి
స్టైల్‌వేర్ టైలర్స్
మాస్టర్: ఎస్.వేణుగోపాలరావు,
చౌక్‌బజార్, నెహ్రూరోడ్, శ్రీకాకుళం.
సెల్: 90007 27684


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
తెలుగుదేశం పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, అభిమానులకు,
శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజలకు
ప్రతి ఒక్కరికీ పేరుపేరునా
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
మాదారపు వెంకటేష్
అధ్యక్షులు, శ్రీకాకుళం నగర తెలుగుదేశం పార్టీ
శ్రీకాకుళం జిల్లా బాలకృష్ణ & మోక్షజ్ఞ ఫ్యాన్స్
శ్రీకాకుళం
నగర తెలుగుదేశం
పార్టీ
చిట్టి నాగభూషణం
ప్రధాన కార్యదర్శి,
శ్రీకాకుళం నగర
తెలుగుదేశం పార్టీ


నూతన సంవత్సర శుభాకాంక్షలు
HAPPY NEW YEAR 2025
కులాలకు అతీతంగా.. మతాలకు అతీతంగా.. రాజకీయాలకు అతీతంగా..
పార్టీలకతీతంగా..ప్రతి ఒక్కరికీ నవరత్నాలు అందించావు..
నాలాంటి సామాన్య కార్యకర్తలకు ప్రేమను పంచావు..
రాజ్యం తిరిగి సంపాదించే బాధ్యత నీది..
దానికి అండగా ఉండే బాధ్యత మాది...
ముక్కోటి జగనన్న సైనికుల సాక్షిగా మాటిస్తున్నాం..
ఈ కొత్త సంవత్సరంలో మేమంతా సరికొత్తగా అడుగులు వేస్తాం..
అందుకు కలిసొస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు,
నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
పిన్నింటి సాయికుమార్
రణస్థలం ఎంపీపీ ప్రతినిధి, వైకాపా సీనియర్ నాయకులు,
ఎచ్చెర్ల నియోజకవర్గం శ్రీకాకుళం


నూతన సంవత్సర శుభాకాంక్షలు
శాంతి కన్వెన్షన్
2025
ఈ ఏడాది
మీ జీవితంలో ఓ అందమైన
జ్ఞాపకంగా మిగిలిపోవాలని
కోరుకుంటూ.. ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు, కష్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, నా శ్రేయస్సు
కోరుకునే మిత్రులకు,
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
పెళ్లిళ్లు మరియు శుభ కార్యములకు అందమైన వేదిక..
శాంతి కన్వెన్షన్
కొత్తరోడ్, శ్రీకాకుళం.
గురుగుబెల్లి నాగరాజు
ప్రొ॥: వరలక్ష్మి మోడ్రన్ రైస్‌మిల్, పొందూరు
శాంతి కన్వెన్షన్, శ్రీకాకుళం.

## ప్రతి ఇంటా సంతోషాన్ని నింపుతాం

**- నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే గొండు శంకర్ -**




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రతి ఇంటా సంతోష సంబరాలు నింపుతామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలు, నాయకులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయడంలో తీవ్రంగా శ్రమించారని గుర్తు చేసుకున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజల్లో గందరగోళ వాతావరణం నెలకొని ఉండేదని, కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు సహకారంతో శ్రీకాకుళం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. రథసప్తమిని రాష్ట్ర పండగ గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, అరసవిల్లి పేరు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగనుందని చెప్పారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఎమ్మెల్యే శంకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామమూర్తి నేత్రాలు సజీవం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

జిల్లాపరిషత్ దరిలోని కంపోస్ట్ కాలనీలో నివాసముంటున్న పేకల శ్రీరామమూర్తి (88) మృతి చెందడంతో ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు పేకల లక్ష్మణరావు, పేకల హేమసుందరరావు, పేకల తేజేశ్వర రావు కుమార్తెలు అంగీకారంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రానికి దానం చేశారు. ఐ-టెక్నీషియన్ పూతి సుజాత, సహాయకులు నంది ఉమాశంకర్ అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్రసేకరణ కేంద్రానికి అందజేశారు. శ్రీరామమూర్తి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గాశ్రీనివాస్ అభినందించారు.

## ఎస్సీ కులగణనపై అభ్యంతరాల స్వీకరణ గడువు పెంపు



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 7వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ నెల 31వ తేదీతో గడువు ముగియడంతో మరో వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏసీపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నెంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7 వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారని, వాటి వివరాలను ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11 వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తిచేసి తుది కుల గణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు.

## ఎండీయూ ఆపరేటర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఎండీయూ ఆపరేటర్ల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఎస్‌వో, త్రైక్వాండో శ్రీను, జర్నలిస్ట్ వర్మ, వైశ్యరాజు మోహన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండీయూ ఆపరేటర్ల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. బియ్యం, నిత్యవసర వస్తువుల సరఫరా సజావుగా జరగాలని, పంపిణీలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎండీయూ ఆపరేటర్ల అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రౌతు సూర్యనారాయణను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణతో పాటు సంఘ జాయింట్ సెక్రటరీ అప్పలనాయుడు, అర్బన్ ఎండీయూ ఆపరేటర్స్ అప్పారావు, మాధవ్, కిరణ్, శ్రీను, కిట్టు, వరుణ్, శివ ప్రసాద్, జగన్, శంకర్, రాజా, రణస్థలం మండలం ఎండీయూ ఆపరేటర్స్ గౌడ్ నాయుడు, చంద్రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిక్రూట్‌మెంట్‌లో దళారులను నమ్మొద్దు



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్టైఫండరీ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్‌లో భాగంగా అభ్యర్థులు ఎవరూ దళారులు, పోలీసు ఉద్యోగులు ఇప్పిస్తామంటూ మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వారిచే నిర్వహించబడుతున్న పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ నిబంధనలు అనుసరించి శ్రీకాకుళం జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ ద్వారా శారీరక దేహ దారుఢ్యం పరీక్షలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నట్టు ఎస్పీ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్‌లో పాల్గోనున్న అభ్యర్థులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రతిభ, సామర్థ్యాన్ని బట్టి ఎచ్చెర్ల పోలీస్ ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానంలో శారీరక దేహ దారుఢ్య పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పోలీసు ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే వ్యక్తులు తారాసపడితే సంబంధిత పోలీసు అధికారులకు, లేదా ఫోన్ నెంబరు 630 999 08 00, 630 999 09 11 నెంబర్లకు నేరుగా సంప్రదించాలని, సమాచారమిచ్చే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అభ్యర్థులు కాల్ లెటర్‌లో తెలిపిన నిర్దేశించిన తేదీన సమయానికి ఒరిజినల్ ధ్రువీకరణ పత్రలతో పాటు ఒక సెట్టు జిరాక్స్ కాపీతో హాజరుకావాలని తెలిపారు.

## ఉపాధ్యాయ ఉద్యమ శిఖరం సువ్వారి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఏపీటీఎఫ్ ఉద్యమ శిఖరం, ఉపాధ్యాయ పత్రిక మాజీ సంపాదకులు సువ్వారి అచ్చెన్నాయుడు(96) మంగళవారం సాయంత్రం 6 గంటలకు శ్రీకాకుళంలోని వారి స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, నలుగురు కుమార్తెలు ముగ్గురు కుమారులు ఉన్నారు. బుధవారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో అచ్చెన్నాయుడు అంతిమ యాత్ర సాగింది. విశాఖపట్నం, విజయనగరం, మన్యం జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నలుమూలల నుంచి ఏపీటీఎఫ్ శ్రేణులు పెద్ద ఎత్తున డీసీసీబీ కాలనీలోని అచ్చెన్నాయుడు ఇంటి వద్దకు చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ అచ్చెన్నాయుడు మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి, రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి, ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ రాష్ట్రంలో ప్రారంభం నుంచి కొనసాగుతున్న నాయకులు అచ్చెన్నాయుడని, ఆయన మరణం విద్యారంగానికి, ఉపాధ్యాయ లోకానికి తీరని లోటుని పేర్కొన్నారు. అంతిమ యాత్రలో కె.గోవిందరావు, పి.లక్ష్మణరావు, వెంకటపతి రాజు, సిహెచ్ అచ్యుతరావు, జీవీ రమణ, కేవీ రమణ, పాపినాయుడు, కె.రాజారావు, బి.త్రినాధరావు, నల్లి అప్పలనాయుడు, బి.నాగేశ్వరరావు, విఘ్నేశ్వరరావు, టి.సూర్యనారాయణ, హెచ్‌వీ సత్యనారాయణ, హుతాసేన్, కార్యకర్తలు పేడాడ అప్పలనాయుడు, వి.నవీన్‌కుమార్, దాసరి రామ్మోహనరావు, చావలి శ్రీనివాస్, త్రినాధరావు, పి.మోహనరావు, పీఎస్ నాగరాజు, సదాశివుని శంకర రావు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




### అమ్మానాన్నలూ, తప్పక చదవండి!

సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో ఒక బాబు తీవ్రంగా గాయపడి, తల్లి చనిపోయిన తరవాత ఒక నాన్నగా, ఒక మనిషిగా రెండు ప్రశ్నలు/ఆలోచనలు కలిగాయి. అమ్మానాన్నలుగా మన ప్రాధాన్యతలు ఏంటి? మనుషులుగా మన ప్రాధాన్యతలు ఏంటి? ఈ రెండు ప్రశ్నలు వేరు కాదు. రెండూ ఒకదానికొకటి పెనవేసుకుని ఉన్నాయి. ఎందుకంటే, మనం మనుషులుగా ఎదిగితేనే మంచి అమ్మానాన్నలు అవ్వగలం. అమ్మానాన్నలుగా బాధ్యతగా వ్యవహరించినప్పుడే మంచి మనుషులను మన ఇంటి నుండి బయటకి పంపగలం. హాస్పటల్లో ఉన్న ఆ బాబు తండ్రి వివిధ చానళ్ళతో మాట్లాడుతూ చెప్పిన సంగతులు ఇవి: 1. మా బాబు అల్లు అర్జున్‌కి పెద్ద ఫ్యాన్. పుష్ప సినిమా చాలాసార్లు చూశాడు. 2. మేము పుష్ప అని పిలుస్తాము 3. వాడి సంతోషం కోసమే సినిమాకి వచ్చాము 4. రీల్స్ కూడా చేశాడట పుష్ప సినిమా మీద.. ఇక్కడ ఆ బాబు తప్పు ఏ మాత్రం లేదు. అందరి పిల్లల్లానే ఖాళీ పలకతో పుట్టాడు ఆ బాబు. ఆ పలక మీద ఏం రాస్తే అదే నేర్చుకుంటాడు. మరి ఎవరు రాస్తారు? ముఖ్యంగా అమ్మానాన్నలు. కదా? అంటే ఈ పైన చెప్పిన ప్రతి పాయింట్ కూడా ఆ బాబు మెదడులో రాసింది, అలవాటు చేసింది ఆ బాబు తల్లిదండ్రులే.




# పిల్లలకు చెప్పాల్సింది పుష్పరాజుల కథలు కాదు.. అమరన్ లాంటి హీరోల కథలు!

ఒక సినిమా యాక్టర్‌కి ఫ్యాన్ అవ్వడం తప్పు కాదు కానీ.. ఇక్కడ మనం అర్థం చేసుకుంటే.. ఆ బాబు ఫ్యాన్ అయ్యింది యాక్టర్‌కి కాదు. పుష్ప అనే క్యారక్టర్‌కి. అందుకే పుష్ప మీద రీల్స్ చేశాడు. ఇంట్లో వాళ్ళు ఎంకరేజ్ చేస్తూ పుష్ప..పుష్ప అని పిలిచారు.

పుష్ప 1 సినిమాకి యు/ఎ 13ప్లస్ రేటింగ్ ఉంది. అంటే, 13 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే చూడాలి అని. అంటే దాని అర్థం ఆ వయసు పిల్లలు తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఉంది, జాగ్రత్త పడండి అని వార్న్ చేసినట్టే కదా? అసలు పిల్లలు అన్నేసి సార్లు చూసేంత మంచి ఏముంది అందులో? (ఈ ఒక్క సినిమానే కాదు, ఇలాంటి అన్నీ కూడా)

**- హీరోయిజం, ఎలివేషన్స్, పంచ్ డైలాగ్స్, అబ్‌సెనిటీ, రూల్స్ బ్రేక్ చేయడం.. ఇవేగా?**

చిన్నపిల్లల మెదడు స్పాంజ్ ముక్కలాంటిది. మంచినీరు పోసినా పీల్చుకుంటుంది. విషం కలిపిన నీరుపోసినా పీల్చుకుంటుంది. పిండినప్పుడు, ఏది పీల్చుకుంటే అదే బయటకి వస్తుంది. సత్యం సుందరం, అమరన్ ఇలాంటి సినిమాలకి ఎందుకు అర్థరాత్రి లేచి వెళ్ళరు?..ఇంట్లో పిల్లల్ని సత్యం, సుందరం, ముకుంద్ అని ఎందుకు పిలవరు? సినిమా అయిపోయాక ఇంట్లో మాట్లాడుకోవడానికి బోలెడన్ని విషయాలు ఉన్నాయి, ఆడుకోవాల్సిన ఆటలు బోలెడన్ని ఉంటాయి. అయినా ఇంకా పుష్ప, పుష్ప అంటూ ఎందుకు మాట్లాడుకోవాలి? ఒకవేళ మాట్లాడినా, ఏం చెప్పాలి? "సినిమా బాగుంది. అల్లు అర్జున్ బాగా యాక్షన్ చేశాడు. కానీ అది సినిమా నాన్నా. అసలు ఆ సినిమాలో లాగా చెట్లు కొట్టేయడం తప్పు కదా? అలా దొంగతనంగా వాటిని అమ్మడం ఇంకా తప్పు కదా?", అంటూ మాట్లాడితే.. పిల్లల మెదడు సినిమా వేరు, నిజ జీవితం వేరు అని తెలుసుకుంటారు. అలా కాక ఎంకరేజ్ చేస్తూ, అబ్బో, అబ్బబ్బో అని మాట్లాడితే.. పిల్లలు ఆ సినిమానే నిజం అనుకుంటారు. ఎగ్రెసివ్‌గా ఉంటేనే హీరో అనుకుంటారు. రెక్‌లెస్‌గా మాట్లాడితేనే స్టైల్ అనుకుంటారు కాదా?

అలా కాక మేజర్ ముకుంద్ గురించి, లేదా సత్యం సుందరంలో అంతర్లీనంగా దాగి ఉన్న చిన్న చిన్న సంతోషాలు, ప్రేమలు గురించి మాట్లాడుకుంటే..ఎస్.. హీరో అంటే ఇది మేజర్ ముకుంద్‌లా పోరాడేవాడు లేదా సత్యంలా భయాన్ని జయించి ధైర్యంగా చేసిన తప్పుని ఒప్పుకునేవాడు అని తెలుసుకుంటారు కదా?

ఇది ఈ తల్లిదండ్రులను తప్పుబట్టడం నా ఉద్దేశ్యం కాదు. ఒక తప్పు జరిగినప్పుడు, దాని నుండి మనం అందరం నేర్చుకునే విషయాలు ఎన్నో ఉంటాయి. అవి మాత్రమే చెప్పాలి అన్నది నా ఉద్దేశ్యం.

**అమ్మానాన్నలు 1. ఇంట్లో "ఫ్యాన్" అనే పదం వాడొద్దు. పిల్లలు ఫ్యాన్ అవుతున్నది యాక్టర్‌కి కాదు. క్యారెక్టర్‌కి. 2. సినిమాని ఎంజాయ్ చెయ్యండి. కానీ, తర్వాత దాని గురించి అర్థవంతమైన చర్చ చేయండి.. సినిమా వేరు, నిజం వేరు అనేది పిల్లలకి అర్థం కావాలి... మనం మారితేనే పిల్లలు మంచి మనుషులుగా ఎదుగుతారు.**

**- రవితేజ బొప్పుడి**



## సాయిదుర్గ తేజ్.. ఇదే కదా కావాల్సింది!

ఇండియా ప్రేక్షకులను అలరించడానికి సాయి దుర్గతేజ్ మళ్లీ కొత్తలుక్‌తో స్క్రీన్ పైకి రాబోతున్నారు. "సంబరాల యేటిగట్టు" అనే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ఆయన తన ట్రాన్స్‌ఫార్మేషన్‌ను ప్రదర్శిస్తూ అందరికీ షాక్ ఇచ్చారు. ఈ సినిమాలో దుర్గతేజ్ పాత్రను ఎంతో ఫెరోషియస్‌గా డిజైన్ చేయడం విశేషం. తాజాగా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ చేతుల మీదుగా ఈ చిత్రానికి సంబంధించిన కార్నేజ్ వీడియో విడుదలైంది. అందులో కనిపించిన తేజ్ కొత్తలుక్ ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేపుతోంది. వీడియోలో సిక్స్‌ప్యాక్ బాడీతో, ఒడిదుడుకుల మధ్య విలన్లను ఊచకోత కొస్తూ కనిపించారు. కసితో పీటలు కూల్చేలా తెరపై కనిపించిన లుక్ గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ మాత్రం స్టన్ అయ్యేలా అనిపించింది. ప్రత్యేకమైన డైట్, కఠినమైన వర్కౌట్ రొటీన్‌ను ఫాలో అవుతూ, ఆయన తన ఫిజిక్‌ను అత్యంత అందంగా తీర్చిదిద్దారు. అభిమానులు ఈ ట్రాన్స్‌ఫార్మేషన్‌ను సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. గతంలో ఒక ప్రమాదానికి గురైన సాయి కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. కానీ తిరిగి కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే ట్రాక్‌లోకి వచ్చి, అంతకుమించిన శ్రమతో నిపుణుల సహకారంతో ఈ లుక్‌ను సాకారం చేసుకున్నారు. ఈ సరికొత్త అవతారం అభిమానుల్లో కొత్త ఆశలు రేపుతోంది. కార్నేజ్ వీడియోను చూస్తే, దర్శకుడు రోహిత్ కేపీ విజన్ ఎంత ప్రత్యేకమో స్పష్టమవుతోంది. తొలిచిత్రంలోనే ఇంత గొప్పగా చూపించడానికి దర్శకుడి కృషి ప్రధానంగా నిలుస్తుంది. గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ కూడా కార్నేజ్ వీడియోను విడుదల చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది సెప్టెంబర్ 25 న విడుదల చేయనున్నారు. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. **- తుపాకి.కామ్ సౌజన్యంతో...**




Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.